# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 195, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -10 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు.. 20 మంది మృతి



2

బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో ఆత్మాహుతి దాడి!

- తీవ్రంగా గాయపడిన మరో 30 మంది
- పేలుడు సమయంలో ప్లాట్‌ఫాంపై 100 మంది ప్రయాణికులు
- గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమం

## షవర్మా తిని నలుగురికి అస్వస్థత.. 15 రోజుల క్రితమే మూతపడిన గ్రిల్ హౌస్



2

హైదరాబాద్ : : వద్దురా బాబు.. తినకండిరా అంటే వినరు.. మోమోలు, షవర్మాలే కాదు.. ఆఖరికి బిర్యానీ తిని కూడా ఒక యువతి మరణించింది. అయినా సరే.. తినడం మాత్రం ఆపరు. బయటి ఫుడ్ వద్దు.. ఇంటి ఫుడ్డే ముద్దు అంటే.. ఇంట్లో రుచులు వేరు.. బయటి రుచులే బెటరు అనుకుంటూ.. లొట్టలేసుకుని మరీ తింటున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు చేసి.. మిగతా..2లో

## ఓ జంట జీవితాన్ని విడగొట్టి.. రైల్వేకు రూ. 3 కోట్ల నష్టం తెచ్చిపెట్టిన రెండక్షరాల 'ఓకే'



2

- వైజాగ్ స్టేషన్ మాస్టర్ జీవితంలో విషాదం నింపిన 'ఓకే'
- భార్యతో మాట్లాడుతూ 'ఓకే' చెప్పినందుకు ఉద్యోగం
- భార్యతో 12 ఏళ్లపాటు కొనసాగిన వివాదానికి తాజాగా ఫుల్‌స్టాప్
- విడాకులు మంజూరు చేసిన చత్తీస్‌గఢ్ హైకోర్టు


## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



2

- దేశంలో సీప్లేన్ రంగానికి చాలా పొటెన్షియల్ ఉందన్న మంత్రి
- చంద్రబాబు ఆశీర్వాదంతో సీప్లేన్ రీలాంచ్ జరుగుతోందని వ్యాఖ్య
- డ్రోన్ల నుంచి సీప్లేన్ దాకా ఎన్నో అద్భుత కార్యక్రమాలకు వేదికగా పున్నమి ఘాట్

# 'ఒకప్పుడు ఏపీ అంటే అవహేళన చేశారు.. కానీ మళ్లీ నెంబర్ వన్ చేస్తా'



2లో

సీ ప్లేన్ సర్వీసులను ఏపీలో ప్రారంభించబోతుండగానే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు.

- ప్రభుత్వానికి విధానాలు సక్రమంగా ఉంటే ప్రస్తుత పరిస్థితులనే కాకుండా భావితరాలను కూడా తీర్చిదిద్దుకోవచ్చు
- అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ప్రజా జీవనం మెరుగుపడుతుంది."
- అలాగే 25, 30 ఏళ్లలో ఎనర్జీ టెక్నాలజీలో చాలా మార్పులు వచ్చాయి
- రాబోయే కాలంలో పూర్తిగా విమాన సర్వీసులు కూడా సీ రూట్‌లో నడిపే అవకాశం
- విజయవాడ – శ్రీశైలం మధ్య ఆధ్యాత్మికతను పెంచేలా, ఏపీ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా దేశంలోనే తొలిసారి సీ ప్లేన్ సర్వీసు లు

అమరావతి : : రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, ఆర్థిక కార్యక్రమాలను పెంచడానికి, ఉపాధి, ఉద్యోగ అవ కాశాలను పెంచడానికి మనందరం ఉన్న అవ కాశా లన్నీ ఉపయోగించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రభుత్వంపై మోదీ అబద్ధాలు చెబుతున్నారు: సీఎం రేవంత్ రెడ్డి



- గ్యారెంటీల అమలుపై తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం
- మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే తాము నిజాలు చెబుతామన్న సీఎం
- కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని మరిచాయని విమర్శ


## భారత పరిశ్రమలకు రతన్ టాటా ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తారు: ప్రధాని మోదీ



2

- ప్రపంచవ్యాప్తంగా రతన్ మరణం అందర్నీ కలిచివేసిందన్నారు
- పర్యావరణం, దాతృత్వం పట్ల శ్రద్ధ ఉన్నవాళ్లు కూడా రతన్ మృతితో విషాదంలో ఉన్నట్లు రాశారు
- దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటాకు తన వ్యాసంతో నివాళి అర్పించారు.

## భవిష్యత్తులో ఇజాలన్నీ పోయి టూరిజం ఒక్కటే ఉంటుంది: చంద్రబాబు



2లో

- పున్నమి ఘాట్-శ్రీశైలం మధ్య సీప్లేన్ సర్వీసును ప్రారంభించనున్న చంద్రబాబు
- అనంతరం కేంద్రమంత్రులతో కలిసి ప్రయాణం
- రాష్ట్రంలో ధ్వంసమైన వ్యవస్థలను గాడినపెడుతున్నట్టు చెప్పిన సీఎం


# ఆరు గ్యారంటీలపై మహారాష్ట్ర ప్రజలకు నిజం తెలియాలి..

- ముంబయిలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్
- దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ గురించి, తమ ఆరు గ్యారెంటీల గురించి అబద్ధాలు బెబుతున్నారు
- ఈ విషయాలను మహారాష్ట్ర ప్రజల ముందు పెట్టడం తన బాధ్యత
- ప్రజలకు సోనియాగాంధీ సెప్టెంబర్ 17, 2023లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చింది
- 25 రోజుల్లో 22 లక్షలకు పైగా రైతులుకు రూ.17,869 కోట్లు రుణమాఫీ చేశామని స్పష్టం



న్యూఢిల్లీ : తెలంగాణలో ఇచ్చిన హామీల అమలుపై మహారాష్ట్రలో బీజేపీ నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ముంబయి కాంగ్రెస్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## కులగణన సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్



2

సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ శాంతి కుమారి, కలె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో కుల గణన సర్వే చేయడానికి సర్వ సిద్ధం చేశారు. మిగతా..2లో

## రాష్ట్రంలో మరి కొంతమందికి నామినేటెడ్ పదవులు.. చాగంటికి కీలక పోస్ట్

2





అమరావతి :: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే పొత్తులో భాగంగా పలు నియోజ కవర్గాల్లో మూడు పార్టీలోని అభ్యర్థులు తమ సీట్లను త్యాగం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి వారికి టీడీపీ , జనసేన పార్టీలు మిగతా..2లో

# 'అవినీతి నుంచి సంక్రమించిన వారసత్వం డ్రగ్స్'... పవన్ సంచలన వ్యాఖ్యలు!

- గత ప్రభుత్వ అవినీతి నుంచి ఎన్డీయే కూటమికి సంక్రమించిన వారసత్వ సమస్య ఇది
- రాష్ట్రంలో మాదకద్రవ్యాలు పెనుముప్పుగా మారాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- నేరస్థుల కట్టడికి సమగ్ర కార్యాచరణ ప్రాణాళిక అవసరం
- దశాబ్ద కాలంలో పెరిగినట్లు చెబుతున్న డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపాలనే డిమాండ్లు



వివరాలు 2లో..

అమరావతి : ఇప్పుడు భారతదేశంలో డ్రగ్స్ అనేది అతిపెద్ద సమస్యగా ఉన్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదో ఒక మూల కిలోలకు కిలోలు, టన్నులకు టన్నుల చొప్పున గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు పోలీసుల దాడులలో పట్టుబడినట్లు కథనాలొస్తున్నాయి.

## లోపాయకారి ఒప్పందంతో కార్మికుల పొట్ట కొడుతున్న కార్మిక సంఘాల అధ్యక్షులు....

కార్మికులకు గత యూనియన్ మాదిరిగా బోనస్ ఇప్పించడంలో విఫలమైన పర్మినెంట్, కాంట్రాక్టు యూనియన్ సంఘాలు.....



రామగుండం /నవంబర్ 09(జనం రిపోర్టర్): బోగ్గు, బూడిద, ఎర్రమట్టి, లారీలు, లోడర్ లు, ఇసుక , సిమెంట్ రవాణా, మాకు ఇస్తే చాలు , కార్మికుల గురించి మాకు ఎందుకు అన్న చందంగా ఉంది ఈ కార్మిక సంఘాల విధానం..కార్మికులకు దిపావలికి ఇప్పించాల్సిన బోనస్ ఎందుకు లేట్ అవుతుంది. షెడం లో 52800 బోనస్ కార్మికులకు ఇవ్వడం జరిగింది.కేశోరాం కార్మికులకు 16800 కు వచ్చిన దాని వెనుకాల, మతలాబ్ ఏందో చెప్పాలి అని డిమాండ్ చేయడం జరిగింది. షెడం కేశోరాం ఫ్యాక్టరీ స్ లేబర్ కమీషనర్ దగ్గర అగ్రిమెంట్ అయినాయి అన్న సంగతి అందరికి తెలిసినదే. గతంలో నా హాయం లో 46700 రూపాయలు ఒకేసారిబోనస్ ఇప్పించడం జరిగింది.యూనియన్ ప్రెసిడెంట్ లు ఇద్దరు ఎవరికీ వారే యమున తిరేలా ఉన్నారు.యూనియన్ ప్రెసిడెంట్ ల కాంట్రాక్టు లు, బొగ్గు, మట్టి, లోడర్ వాటిని కాపాడుకోవడం కోసం రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. కానీ కార్మికులకు న్యాయం చేయాలనీ చేయడం లేదు. అప్పుడు ఎన్నో హామీలు ఇచ్చి ప్రలోగబాలు చేసి గెలిచినా యూనియన్ నాయకులు కార్మికుల పక్షాన నిలబడి ,బోనస్ ఇప్పించాలి అని డిమాండ్ చేయడం జరిగింది. మీరు మా మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి దీపావళి పండుగ ముందు వెళ్లి అడిగేదు, ఉంటే వాళ్ళు కూడా కార్మికుల పక్షాన మాట్లాడే వారు కానీ మీరు ఎవరు వారిని సంప్రదించకుండా, మీ కాంట్రాక్టు ల కోసం దీక్ష చేస్తున్నారు.ఇంకో నాయకులు ఐతే కంపెనీ వాళ్ళు పిలుస్తేనే వస్త అని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా రెండు యూనియన్ కార్మికులకు న్యాయం చేయగలరని డిమాండ్ చేస్తున్నాము మీరు ఇప్పించని యెడల కార్మికుల కోసం పోరాటం చేస్తాను అని సూర సమ్మయ్య హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భామ్లా నాయక్ తండా మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ శక్లల్ నాయక్, రానాపూర్ మాజి ఉప సర్పంచ్ కొమురల్లి గౌడ్, తలారి శంకర్, వేల్పుల రాజ్ కుమార్, భామ్లా నాయక్ తండా గ్రామ ప్రెసిడెంట్ భూక్యా రాజేష్,జీడీ నగర్ మాజి వార్డ్ మెంబర్ కస్సు కుమార్, మైనారిటీ నాయకులు షబ్బీర్ పాషా, బడుగు మహేందర్,బాలు నాయక్, రాజేష్ నాయక్, సమ్మయ్య నాయక్, యువకులు పాల్గొన్నారు.

## జపాన్‌లోని సకురా సైన్స్ ప్రాజెక్ట్ 2024కు విజ్ఞాన్స్ అధ్యాపకులు ఎంపిక...




పొన్నూరు నవంబర్ 9. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు అధ్యాపకులు జపాన్‌లోని సకురా సైన్స్ ప్రాజెక్ట్ -2024కు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్.ఎస్.సంపత్ కుమార్, డాక్టర్ చింతగుంట అంజనీ దేవిలు జపాన్ దేశం టోక్యోలోని జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ ( జేఎస్టీ) ఏడు రోజుల పాటు యూనివర్సిటీ ఆఫ్ మియజాకీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "సకురా ప్రాజెక్ట్ - 2024"కు ఎంపికయ్యారని తెలియజేసారు. నవంబర్ 10 నుంచి 16వరకు జపాన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ మియజాకీలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భారతదేశం అంతటా కేవలం 12 మందిని మాత్రమే ఎంపిక చేస్తే... అందులో ఇద్దరు విజ్ఞాన్స్ యూనివర్సిటీ నుంచి ఎంపికవడం హర్షనీయమన్నారు. తమ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు బయోటెక్నాలజీ రంగంలో వినూత్న పరిశోధనలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశోధనల ప్రాధాన్యత ఆధారంగా చేసుకుని ఈ ప్రాజెక్ట్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొనడం వలన భారతీయ ప్రతినిధుల బృందం అక్కడి ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, అత్యాధునిక ప్రయోగశాల పద్ధతులను గమనించడానికి, బయోటెక్నాలజీ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషించడానికి ఒక చక్కటి అవకాశమన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఎంపికైన అధ్యాపకులను వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## సోషల్ మీడియా కార్యకర్తలపై వేధింపులు ఆపండి ... వైసీపీ శ్రేణులు....



పొన్నూరు నవంబర్ 9. జనం రిపోర్టర్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి సోషల్ మీడియా కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ అరెస్టులకు నిరసనగా శనివారం గుంటూరు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ ని కలిసి వైఎస్ఆర్సిపి శ్రేణులు వినతి పత్రం అందించారు.గుంటూరు, పల్నాడు ఉమ్మడి



జిల్లాల పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు , ఎమ్మెల్సీ యేసు రత్నం, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డైమండ్ బాబు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, మేయర్ కావటి మనోహర్ నాయుడు , మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త వేమారెడ్డి , గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ యాదవ్ తదితరులు ఉన్నారు. అనంతరం మీడియాతో జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి దౌర్జన్యాలు దాడులు జరగలేదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తుందని దీంతో అమాయకులైన కార్యకర్తలు బలవటం దురదృష్టకరమని పేర్కొన్నారు. గడిచిన నాలుగు నెలల్లో తెదేపా అరాచకాలకు నలుగురు సోషల్ మీడియా కార్యకర్తలు చనిపోయారని ఆయన అన్నారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలన ఉండాలి కానీ దౌర్జన్యాలు దిగితే రాబోయే రోజుల్లో కూడా ఇదే సాంప్రదాయం కొనసాగుతుందని పేర్కొన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై దౌర్జన్యాలు ఆపమని జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందించినట్లు ఆయన వివరించారు.

# ఎవరు నకిలీ జర్నలిస్టులో...? ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లు చెబుతారా..?



రామగుండం /నవంబర్ 09(జనం రిపోర్టర్): నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చకుండా నిజాలు చెప్పేవారంతా నిఖార్సయిన జర్నలిస్టులే.ప్రజా సమస్యలే అజెండాగా వార్తలు రాసేవారంతా నిజమైన విలేకర్లే.నిజానికి రంగులు హంగులు అక్కర్లేదు..నిజాన్ని చిత్తు కాగితం మీద రాసినా పాఠకుల ఆదరణ ఉంటుంది.ఈ విషయం అనేక సందర్భాల్లో నిరూపితమైంది.అంటే జర్నలిజానికి రంగులు, హంగులు, వివక్షతలు ఉండవు. ప్రజలకోసం పనిచేసేవారంతా పాత్రికేయుల్కెనప్పుడు చిన్నా,పెద్ద అనే తారతమ్యం ఉందు.ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే ఇటీవల కొందరు అవగాహనలేనివారు నకిలీ జర్నలిస్టుల మీద చర్యలు తీసుకోవాలంటూ, పోలీసులకు తెగ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భంలో నిజమైన జర్నలిస్టులంటే ఎవరు...? నకిలీ జర్నలిస్టులంటే ఎవరు...? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాల్సిందే. కార్పోరేట్ మీడియా, ప్రజా మీడియా, డిజిటల్ మీడియా ఏద్కెనా కావొచ్చు ఆ సంస్థలో పనిచేసేవారంతా నిజమైన విలేకర్లే. ఆ సంస్థలు ఇచ్చే ఐడికార్డులు కల్గిన వారంతా ఏ వార్తన్కెనా కవర్ చేయవచ్చు.. అనుమతి ఉన్న ఏ సమావేశాలకైనా హాజరు కావచ్చు. ఇక ఓ వ్యక్తి తను పనిచేయకుండా ఏదో ఒక మీడియా సంస్థ ఐడీ కార్డును తనే స్వయంగా ముద్రించుకుని సమాజంలో విలేకర్లమంటూ, తిరిగితే వారు తప్పక నకిలీ విలేకర్లే.అంటే తను పనిచేయకుండానే ఆ సంస్థ ఐడీ కార్డు తనే ముద్రించుకుని ఆ సంస్థ విలేకరిని అంటూ సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నవారిని నకిలీ విలేకరి అంటారు. ఇక్కడ అతి ముఖ్యమైన విషయాన్ని అంతా అర్థం చేసుకోవాల్సి ఉన్నది. దేశంలో ఎంత పెద్ద మీడియా సంస్థ ఐడీ కార్డు కల్గి ఉండి ఆ సంస్థలో అతిపెద్ద హెూదాలో పనిచేసే జర్నలిస్టు అయినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షార్హుడే. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికి చిన్న,పెద్ద మీడియాలని తేడా ఉండదు. ప్రతి వ్యవస్థలో లోపాలున్నట్లు చిన్న,పెద్ద మీడియాల్లో కూడా లోటుపాట్లుంటాయి. చిన్న మీడియాల్లో పనిచే వారంతా చెడ్డవారు కాదు..పెద్ద మీడియాల్లో పనిచేసేవారంతా మంచి వారు కాదు.మంచీ చెడులనేటివి అన్ని సంస్థల్లో ఉంటాయి.అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టు బ్లాక్ మెయిలింగుకు పాల్పడితే చట్ట ప్రకారం అది నేరమే.అక్రిడేషన్ ఉన్నంతమాత్రనా తప్పు ఒప్పు అయిపోదు. నేరం ఎవరు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. ఇక నకిలీ విలేకరి అనే విషయం ప్రస్థావనను కొందరు పదేపదే తీసుకరావడం వెనక పెద్ద కుట్రే దాగి ఉన్నది.ఇన్నాళ్ళూ కొన్ని జర్నలిస్టు వర్గాలు, మీడియా ప్రతినిధులు సిండికేట్‌గా ఏర్పడి తాము రాసిందే జర్నలిజం..తాము చెప్పిందే వేదం అనే ధోరణితో మొత్తం వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజ్యమేలారు.ఇప్పుడు దేశ,రాష్ట్ర జనాభా పెరిగింది, సమస్యలు పెరిగాయి. పత్రికలు, మీడియా సంస్థలు పెరిగాయి...జర్నలిస్టులు పెరిగారు.ఇక్కడే అసలు సమస్య మొదలయింది. ఇన్నాళ్ళూ సిండికేట్ పాత్రికేయ రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యం చెలాయించిన వారి పలుకుబడి, పరపతి,ఆర్థిక వనరులకు గండిపడిరది.పోటీ ఏర్పడిరది.ఇక ఏం చేయాలో పాలుపోక మేమే అసలు జర్నలిస్టులం..మిగతా వారు నకిలీ విలేకర్లు అంటూ వివిధ సంస్థల్లో అధికారికంగా జర్నలిస్టులుగా ఉన్నవారి మీద కూడా విషపు ప్రచారాన్ని మొదలు పెట్టారు.వివిధ మీడియాల ఐడెంటిటీ కార్డులు అధికారికంగా ఉన్నవారు నకిలీ విలేకర్లు ఎట్లయితరో ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లు..కొన్ని జర్నలిస్టు సంఘాల సూడో మేధావులు సమాధానం చెప్పాలి.ఇక వార్తల్లో మంచీ చెడుల సంగతి మాట్లాడాల్సి వస్తే పెద్ద పత్రికల్లో వచ్చేవన్నీ మంచి వార్తలని, చిన్న పత్రికల్లో వచ్చే వార్తలన్నీ నాసిరకమని ప్రచారం చేసేవారిది అవివేకమే. ఎందుకంటే ప్రజా సమస్యలే అజెండాగా వార్తలను ప్రచురితం చేసేవన్నీ ప్రజా మీడియాలే.ఇక రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఏర్పడిన మీడియాల్నీ పార్టీ మీడియాలే.మరి ప్రస్తుతం ఉన్న పెద్ద మీడియాల్లో నూటికి తొంభైశాతం పార్టీ మీడియాలే.పార్టీ మీడియాల్లో ఆయా పార్టీల ప్రయోజనమే ప్రథమ ప్రాధాన్యంగా ఉంటుంది.మరి ఈ విషయాన్ని మరచి మేమే పెద్ద జర్నలిస్టులం.. ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లం అంటూ జబ్బలు చరుచుకుని విర్రవీగేవారికి ఒక్కసారి తాము ఏ మీడియాల్లో పనిచేస్తున్నామే..ఎవరి కోసం పనిచేస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలి.అప్పుడే చిన్న,పెద్ద అంటే ఏంటో అర్థమవుతుంది.అందుకే మరోమారు చెప్పేదేంటంటే కార్పోరేట్ మీడియాలు, పార్టీ మీడియాల్లో పనిచేసేవారు ఆకాశం నుంచి ఏం ఊడిపడలేదు.వారు కూడా సామాన్య పాత్రికేయులే.ఈ విషయాన్ని మరచి మేం అహా..ఒహెూ..అంటూ మిడిమిడి జ్ఞానంతో అహంకారంతో విర్రవీగితే కాలగర్భంలో కల్సిపోకతప్పదు.ఇప్పటికే ప్రెస్‌క్లబ్బులో కొందరి అహంకార వైఖరితో పోటీ ప్రెస్‌క్లబ్బులు ఏర్పడుతున్నాయి.మితిమీరిన నియంతృత్వంతో వ్యవహరించే జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలు కనుమరుగవుతున్నాయి.ఇప్పుడు పోటీ జర్నలిస్టు సంఘాలు ఎన్నో ఏర్పడుతున్నాయి. ఏక ఛత్రాధిపత్యానికి కాలం చెల్లింది. ఇక ఈ పరిస్థితుల్లో చేసేది ఏమీ లేక నకిలీ జర్నలిస్టులని ఒక విష ప్రచారాన్ని సాటి పాత్రికేయుల మీదే చేస్తూ.. నకిలీ విలేకర్ల మీద చర్యలు తీసుకోవాలంటూ పోలీసు స్టేషన్ల మెట్లు ఎక్కి ఫిర్యాదులు చేయడం చూస్తే వారి పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ప్రజా సమస్యలను మరచి పైరవీలు, సిండికేట్లు, దసరా మామూళ్ల కోసం సారా దుకాణాలకు లిస్టులు పంపించడాలు వంటి చేయగూడని పనులు చేసుకుంటూ, మేం పెద్ద జర్నలిస్టులం.. మిగతా వారంతా నకిలీ జర్నలిస్టులని ఊరూర తప్పుడు ప్రచారం చేపట్టేవారు ఎంతటివారైనా నీతిమాలినవారే.అలాంటి వారికి బరాబర్ కలంతో గుణపాఠం చెబుతాం అని డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణా రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ రంగ అభివృద్ధితోనే ఉపాధి




రేపల్లె /నవంబర్ 09(జనం రిపోర్టర్): ప్రభుత్వ రంగాన్ని భలోపేతం చేస్తేనే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు డి రమాదేవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో శనివారం పట్టణ 2వ మహా సభను మైనేని సీతారామయ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ... దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన మైన నాలుగు సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా ధరల భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని చెప్పారు. పెరిగిన నిత్యవసర ధరలతో పాటు పేదలపై 18 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపుతున్నారని ఆవేదన చెందారు. గత 20 సంవత్సరాలుగా దేశంలోనూ రాష్ట్రంలోనూ నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. చదువుకున్న యువత సరైన ఉపాధి లేక జీవనోపాధిక అల్లాడిపోతున్నారని వాపోయారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లేకపోవడం చేత యువత ప్రైవేటు రంగాల వైపుకు వెళ్లి కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాలలో కూరుకుపోయి బానిసత్వం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ రంగం బలోపేతం చేసే క్రమంలోనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలని తెలిపారు పరిశ్రమలను అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎప్పుడు కల్పిస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాశాఖను రవాణా శాఖను అభివృద్ధి చేస్తే పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. విద్యా శాఖలోనే దాదాపు 50 వేల ఉద్యోగాలు కల్పించవచ్చని సూచించారు. ప్రభుత్వ రంగాన్ని భలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రైవేటు రంగానికి కొమ్ముకాస్తూ నిరుద్యోగాన్ని సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాయడం వలన తక్కువ మ్యాన్ పవర్ తో ఎక్కువ శ్రమ చేయించుకొని శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలనే అంశాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న అత్యాచారాలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల పసిపాపను ఒక స్కూలు ఉపాధ్యాయుడు అత్యాచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాలన్నారు. సమాజంలో పోర్న్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయని వీటిని అరికట్టేందుకు సైబర్ చట్టాలను బలోపేతం చేయాలని ఆమె సూచించారు. మొబైల్ ఫోన్లతో సమాజంలో మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ ద్వారా పోర్నోగ్రఫీని అరికట్టాలని సూచించారు. జెమిని ఎన్నికల పేరుతో ఓటు హక్కును కూడా లాక్కునే ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యంగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమిలి ఎన్నికలకు సపోర్ట్ చేయడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నిరుద్యోగ సమస్యను, అత్యాచారాలు నిరోధకానికి ప్రభుత్వ వ్యవస్థలను భలోపేతం చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు.

## పదవులను బాధ్యతగా నిర్వహించాలి

రేపల్లె నవంబర్ 09 జనం రిపోర్టర్ : నూతనంగా ఎంపికైన చైర్మన్ లు పదవులకు వన్నె తెచ్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వహించాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ కోరారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటేడ్ పదవుల రెండో జాబితాలో ఏపీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లుగా ఎంపికైన నాయకులకు మహేష్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్టీ కోసం పని చేసిన వారిని ప్రోత్సహించే విధంగా వివిధ కార్పొరేషన్ చైర్మన్ లగా ఎంపిక చేయటం హర్షనీయం అన్నారు. ఈ మేరకు జనసేనపార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి మంగళగిరి ఇంఛార్జి, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ మంగళగిరి ఇంఛార్జ్ గా ఉంటూ, 2019,2024 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు లో భాగంగా ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతును తెలియజేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అను కొనియాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్ కాగా తీర ప్రాంతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన చిలకలుపూడి పాపారావు సేవలను కొనియాడారు. నూతనంగా ఎంపికైన చైర్మన్ లు, పదవులను అలంకారప్రాయంగా కాకుండా నాయకుల సూచనలు సలహాలు మేరకు పదవులకు వన్నె తేచ్చే విధంగా బాధ్యతలు నిర్వహించాలని కోరారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడి పని చేసిన నాయకులను గుర్తించి పదవులకు ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రమేష్ కు సన్మానం.





పొన్నూరు నవంబర్ 9. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘం స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు తుమాటి రమేష్ ను శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో న్యాయవాది గుమస్తాలు సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది గుమస్తాలు మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో అంచలంచెలుగా ఎదిగి పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆశీస్సులతో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా నియమించటం అభినందనీయమని వారు అన్నారు. సన్మానించిన న్యాయవాది గుమస్తాలకు తుమాటి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స

ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్.




పొన్నూరు నవంబర్ 9. జనం రిపోర్టర్: సరైన ఔషధ వినియోగం ద్వారా హాస్పిటల్ వ్యయాన్ని తగ్గించి, రోగులకి తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించవచ్చునని యూఎస్ఏ - ఓహాయోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టిస్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే, యూఎస్ఏలోని అవినిడ ఇన్నోవేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " క్లినికల్ ఫార్మసీ ప్రాక్టిస్ అండ్ రీసెర్చ్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్ఏ%-%ఓహాయోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్లినికల్ ఫార్మసీ అనేది వైద్యరంగంలో రోగులకు సమర్ధవంతమైన ఔషధ చికిత్స అందించడంలో సహకరిస్తుందన్నారు. ఫార్మసిస్ట్‌లు వైద్యులతో కలిసి పనిచేస్తూ, రోగులకు సరైన మందులు, సరైన మోతాదు, మరియు సరైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు. క్లినికల్ ఫార్మసీ సేవలు వైద్యరంగంలో రోగుల ఆరోగ్యపరంగా మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడతాయన్నారు. ఇప్పటికే చాలా ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు క్లినికల్ ఫార్మసిస్ట్‌లను నియమిస్తూ, రోగులకు మెరుగైన ఆరోగ్యసేవలు అందిస్తున్నాయన్నారు. ఫార్మసిస్ట్‌లు రోగుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడం, ఔషధ ప్రభావాలను పర్యవేక్షించడం, ఔషధ పరమైన సమస్యలను గుర్తించి పరిష్కరించడం వంటి విధుల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ముంబాయిలోని ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ ప్రో%-%వైస్ చాన్స్‌లర్ డాక్టర్ మీన చింతమనేని మాట్లాడుతూ పరిశోధన పరంగా ఈ రంగంలో నూతన సాంకేతికతలను ఉపయోగించి భారత దేశంలో ప్రత్యేక పరిస్థితుల్లో రోగుల ఆరోగ్యం పెంపొందించేందుకు కొత్త మార్గాలను అన్వేషించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫార్మసీ విద్యార్థులు, నిపుణులు రోగుల పట్ల మరింత దృష్టి సారించేందుకు గాను వివిధ రకాల పరిశోధనలు చేయాలన్నారు. క్లినికల్ ఫార్మసిస్టులు మాత్రమే మెరుగైన, సమర్ధవంతమైన ఔషధ వాడకం తయారుచేస్తారని, రోగులకు సరైన ఔషధం ఇచ్చి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహకరిస్తారన్నారు. ఫార్మసిస్టులు ఔషధాల ప్రభావాలను, పరస్పర ప్రభావాలను పరిశోధించడంతో రోగుల కోసం ఉత్తమ మార్గదర్శకాలు సిద్ధం చేయవచ్చునని పేర్కొన్నారు. క్లినికల్ ఫార్మసీ ద్వారా వ్యాధుల గుర్తింపు, ఔషధాల ఖచ్చితత్వం, రోగుల ఆరోగ్య పరిరక్షణ అందించడం సులభమవుతుందన్నారు. మరో అతిథిగా హాజరైన యూఎస్ఏలోని అవినిడా సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ రాకమ్ మాట్లాడుతూ క్లినికల్ ఫార్మసీ పరిశోధనల ద్వారా వ్యాధులపై అవగాహన పెరిగి, అనవసర ఔషధ వినియోగం తగ్గుతుందన్నారు. ఫార్మసిస్టులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడంతో పాటు సురక్షితమైన ఔషధ వినియోగం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముంబాయిలోని ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ ప్రో - వైస్ చాన్స్‌లర్ డాక్టర్ మీన చింతమనేని, యూఎస్ఏలోని అవినిడా సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ రాకమ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన ఒకరికి రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీలు శిక్ష.....



రామగుండం/నవంబర్ 09(జనం రిపోర్టర్): మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి, పట్టుబడ్డ 20 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి మంజుల 20 మందికి 23 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన కమాన్ పూర్ కు చెందిన ఇందారపు రమేష్ కు 500 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## డాక్టర్ సజ్జ హేమలత కు కీలక పదవి..




పొన్నూరు /నవంబర్ 09(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ సజ్జ హేమలతకు ఏపీ హ్యాండ్లూమ్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా పదవి లభించింది. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండోవ సారీ ప్రకటించిన రాష్ట్ర నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆమెకు చోటు దక్కింది. ఇటీవల పొన్నూరు వదిలి చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఎమ్మెల్యే సీటును ఆశించి బంగపడింది. ఈ నేపథ్యంలో ఆమెకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా నామినేటెడ్ పదవి హ్యాండ్లూమ్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నియమించటం గమనార్హం. ప్రస్తుతం హ్యాండ్లూమ్స్ చైర్మన్ పదవిని కూడా చీరాల నియోజకవర్గాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు నాయుడు ఆమెకు ఈ పదవి కట్టబెట్టినట్లు తెలుస్తుంది. పదవిని అలంకరించిన డాక్టర్ సజ్జా హేమలతను చీరాల, పొన్నూరు ప్రాంత తెదేపా శ్రేణులతో పాటు ప్రజలు అభినందించారు.

## మలేషియాలో మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు రవీందర్ యాదవ్ హాజరు.

మలేషియాలోని తెలంగాణ వాళ్లంతా ఐక్యంగా ఉండటంపై హర్షం.దశాబ్ది వేడుకలకి రావడం పై సంతోషం వ్యక్తం. కేసీఆర్ మద్దతుతో ఏర్పడిన మైటాకు ఎప్పుడు అండగా ఉంటాం -రవీందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 09,(జనం రిపోర్టర్): మలేషియా దేశ



రాజధాని కౌలాలంపూర్ లో శనివారం జరిగిన మైటా దశాబ్ది వేడుకల్లో భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో పాటు రవీందర్ యాదవ్ హాజరయ్యారు. అత్యంత ఘనంగా నిర్వహించిన మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొనడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మలేషియాలోని



తెలంగాణ వాళ్లంతా ఒకటిగా ఉంటూ ముందుకు సాగడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకంలో మైటా ఏర్పాటు కావడం గొప్ప పరిణామం అన్నారు. పదేళ్లపాటు మైటాను ముందుకు తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని దాటి మలేషియా వచ్చిన ప్రతి తెలంగాణ బిడ్డకు మైటా సేవలు అందుతుండటం గొప్ప పరిణామం అన్నారు. గత ప్రభుత్వం లాగే మైటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో మలేషియాలోని తెలంగాణ వాళ్లు కూడా భాగస్వాములు కావాలి అన్నారు. మలేషియాలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైటా దశబ్ది వేడుకలకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, పలువురు నేతలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. మలేషియా లాంటి అభివృద్ధిని హైదరాబాదులోనూ మున్సిపల్ శాఖ మంత్రిగా, ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసి చూపించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలను తీసుకురాగలిగారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఐటి రంగంలో బెంగళూరు లాంటి నగరాలను తలదన్ని నిలవగలిగిందని కొనియాడారు. మలేషియాలోని తెలంగాణ వాదులకు బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మైటా మరింత ముందుకు సాగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు..

# కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం

## ఇలాంటి ప్రయోగాలు మొదట అమరావతిలోనే జరగాలి




నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని.. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకు వీలవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టే వరకు నిద్రపోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను. మూడుసార్లు ఎప్పుడూ ఇంత కష్టమనిపించలేదు. ఈసారి మాత్రం విధ్వంసం అయిన వ్యవస్థను బాగుచేయడానికి చాలా సమస్యలున్నా విడవకుండా పరిపాలనను గాడిలో పెట్టేబాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.

కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:

ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అపహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఏపీని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను.

సీ-ప్లేన్ వినూత్న అవకాశం:

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది. అందులో ఎక్కువగా తెలుగువారున్నారు. అమెరికాలోని భారతీయుల తలసరి ఆదాయం 1,20,000 డాలర్లు కాగా.. అమెరికాలోని అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తలసరి ఆదాయం 3 వేల డాలర్లు. ఈ పరిస్థితిని అధిగమించడానికి అమెరికాలో ఉన్నా.. విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నా. అర్థం చేసుకొని ముందుకొస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధికి ఈ ప్రభుత్వం అవకాశాలు ఇస్తుందని అన్నారు.

రాబోయే రోజుల్లో సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు:

ప్రధాని నరేంద్ర మోదీ కూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది సీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది.

### ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో 100 రకాల సేవలు:

ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్‌లో మెసేజ్ పెడితే అవసరమైన సర్టిఫికేట్ వచ్చే పరిస్థితి త్వరలో రానుందని.. 100 రకాల సేవలు అందుబాటులో రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటే భవిష్యత్తు బంగారమవుతుంది. ప్రపంచం నేడు చాలా వేగంగా ముందుకెళ్తోంది. మారుతున్న పరిస్థితులను మనం ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకోవాలి. టెక్నాలజీలో వస్తున్న మార్పులను అడాప్ట్ చేసుకొని ముందుకెళ్లాలి. దీనివల్ల మన భవిష్యత్తుతో పాటు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ప్రతి ఛాలెంజ్‌నూ ఒక అవకాశంగా మార్చుకోవాలి.. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోవాలని యువతకు సూచిస్తున్నా. మన రాష్ట్రంలో అపార వనరులున్నాయి.. డైనమిక్ ప్రజలు ఉన్నారు.. అదృష్టమో దురదృష్టమో తెలీదుకానీ ఇక్కడ ఉన్నవారు ఇక్కడ రాణించరుగానీ అమెరికాలో రాణిస్తారు.. పక్క రాష్ట్రాల్లో రాణిస్తారు. ఇక్కడున్న వారు కూడా రాణించే విషయంపై నేను చాలా స్పష్టతతో ఉన్నాను. అందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని ఒకప్పుడు అంటే ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగం విస్తృతంగా పెరుగుతుంది. రాబోయే రోజుల్లో డ్రోన్ల ద్వారా ఎరువులను కూడా స్ప్రే చేసే పరిస్థితికి వస్తున్నాం. భూసార స్థాయిని కూడా డ్రోన్లు ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.

డీప్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాం:

నేడు డీప్ టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ డీప్ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటే ప్రపంచానికి సేవలు అందించే అవకాశం యువతకు వస్తుందన్నారు. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అని అందుకే చెబుతూ వస్తున్నాను. ప్రధానమంత్రిగారు కూడా సీ-ప్లేన్ ఆలోచన చాలా మంచిదన్నారు. సీ-ప్లేన్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రజలకు ఉపయోగపడేది ఏదైనా చేయగలిగే పరిస్థితిలో వారున్నారు. మనకు ఏడు పోర్టులున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీ-ప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు. రిజర్వాయర్‌లో దిగొచ్చు. సీ-ప్లేన్ ప్రయాణం కొత్త అనుభూతినిస్తుంది. మౌలిక వసతులు మీద డబ్బులు ఖర్చుచేస్తే 2 నుంచి 2.5 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఉద్యోగాలు, ఆదాయం, జీవీఏ, జీఎస్‌డీపీ.. వంటివన్నీ ఆ మేరకు వస్తాయి. అదే పర్యాటకంపై పెట్టుబడులు పెడితే నాలుగు నుంచి 6 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరముంది. ప్రపంచంలోని అతి సుందరమైన 10 ప్రాంతాల్లో గండికోట ఒకటి. అమెరికాలోని గ్రాండ్ కేనియన్‌తో సమానంగా మన గండికోట ఉంటుంది. దీన్ని మనం ఉపయోగించుకోలేకపోయాం. ఆరోజు ఎన్టీ రామారావు గారు ఇరిగేషన్ ప్రాజెక్టు గండికోటలో కట్టారు. దాన్ని ఈ రోజు పూర్తిచేసిన తర్వాత 25 టీఎంసీ నీళ్లు అందులో పెట్టే పరిస్థితికి వచ్చాం. నేరుగా ఇక్కడ సీ-ప్లేన్ ఎక్కి వెళితే నేరుగా గండికోటలో దిగి.. అక్కడ హోటల్ ఉండి.. మళ్లీ విజయవాడకు వచ్చే పరిస్థితి. టూరిజం డెవలప్‌మెంట్‌కు ఉండాల్సింది. మంచి హోటళ్లు, ఆతిథ్యం, మంచి రవాణా సౌకర్యాలు, మంచి ప్రాంతాలు ఉండాలి. మనకు అన్నీ ఉన్నాయి. కానీ.. ఇప్పటివరకు వీటిని సద్వినియోగం చేసుకోలేదు. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి. టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

### సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగం:

సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అది అమరావతిలోనే జరగాలి.. మొట్టమొదట మనమే దాన్ని ప్రారంభించాలనేది మా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

## సిద్దులూరు గ్రామంలో ఘనంగా జరిగిన పోచమ్మ బోనాల పండుగ..!!

### గొల్ల బిర్లా వారి డప్పుల దరువులతో పోతురాజుల విన్యాసాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/వికారాబాద్ నవంబర్ 9 (జనం రిపోర్టర్): వికారాబాద్ మండల పరిధిలోని సిద్దూలూరి గ్రామంలో శనివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు ఘనంగా నిర్వహించిన పోచమ్మ గుడి ప్రతిష్టాపన ఈ సందర్భంగా యాదేవి సర్వభూతేషు దుర్గ రూపేనా సం స్థిత నమస్తస్య నమస్తస్య నమో నమః. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ క్రొతి నామ సంవత్సర కార్తీకమాస శుద్ధ సప్తమి 20 24 నవంబర్ 8 శుక్రవారం ఉదయం 10:40 నిమిషాలకు అభిజిత్ లగ్నపుష్క రంశ సుమూర్తమున్న ప్రతిష్టాపన కార్యక్రమం, జరిగింది అఖండ దీపారాధన, మహాన్ గణపతి పూజ, స్వస్తి పుణ్య అవాచానా మాతృక పూజ, మండపారాధన, ఊరేగింపు, అగ్ని ప్రతిష్టాపన, జిల్లా దివాసం, హోమది మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు, మరియు అదేవిధంగా శనివారం ఉదయం 11 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామం పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి పోచమ్మ అమ్మవారికి బోనాల ను సమర్పించాలని గ్రామ పెద్దలకు వచ్చిన ఆలోచన మేరకు ప్రతి ఇంటి నుండి బోనాలను తయారుచేసి పోచమ్మ తల్లి అమ్మవారికి సమర్పించాలని అనుకున్న గ్రామ పెద్దల సమక్షంలో గొల్ల బీర్ల వాళ్ళ డప్పు దరువులతో పోతురాజులు విన్యాసాలు నిర్వహించారు. గడపగడప నుండి బోనాలను తీసుకొని గల్లి గల్లిన ఆడుకుంటూ పాడుకుంటూ పోచమ్మ గుడిలో ఉన్నఅమ్మవారికి సమర్పించారు. గత మూడు రోజుల నుండి పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన యజ్ఞలు, పోతురాజుల విన్యాసాలు నిర్వహించారు సిద్దులూరి గ్రామంలో ఎప్పుడు ఏ వాడలో ఏ గల్లీలో జరగని పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన ఘనంగా జరిపారు. గతం మూడు రోజుల నుండి జరిగిన వివిధ కార్యక్రమాలలో ప్రజలందరూ పాలుపంచుకొని ఆడుతూ పాడుతూ శనివారం నాడు ప్రతి ఇంటి నుండి బోనాలను తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బేగరి అనంతయ్య, బేగరి సంగయ్య, ఆనందం, కిష్టయ్య, ముసిలయ్య, రామచంద్రయ్య, నర్సింలు, హనుమంతు, సుదర్శన్, మల్లేష్, రాజు, గంగ్యడా శ్రీనివాస్, పరమయ్య, చూట్టాకుల బందయ్య , రాజు, రామచంద్రయ్య, పరమేష్, యాదయ్య, అనిల్, కుమార్,మల్లయ్య,రాములు, బాల్రాజ్, రామకృష్ణ, ప్రశాంతు,శ్రీకాంత్, గోపాల్ గ్రామ పెద్దలు మహిళలు, బంధువులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేనా భీమ్ భరత ఘనంగా జరిపిన జన్మదిన వేడుకలు..!!

### అర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ నవంబర్ 9 (జనం రిపోర్టర్) : చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేనా బీమ్ భరత్ జన్మదిన శుభ సందర్భంగా శనివారంనవాబుపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయినటువంటి ఆర్కతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి వడ్డే రాములు, భీమ్ భరత్ సొంత గ్రామమైన అజిత్ నగర్, గ్రామానికి వెళ్లి భీమ్ భారత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరియు అదేవిధంగా చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ ఉప సర్పంచ్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాములుశాలువ పూల బొక్కేలతో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు అందరూ సహకరించాలి

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (జనం రిపోర్టర్): తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు వికారాబాద్ మున్సిపల్ ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. ఈరోజు 28వ వార్డు గాంధీ కాలనీలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ... ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ లబ్ధి మరియు అన్ని కులాలకు సమన్యాయం చేకురుతుందని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలోనే ఈ సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని వారికి ఏమి కావాలో అనేది ప్రభుత్వం తెలుసుకొని..



భవిష్యత్తు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అందువల్ల సర్వేలో ఎన్యుమరేటర్లు అడిగే 75 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్యుమరేటర్లు సర్వే కోసం మీ ఇంటికి వచ్చే సమయానికి మీ కుటుంబంలో ఉన్న వారి అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, స్థిర చర ఆస్తుల వివరాలు, బ్యాంకు లోన్ తదితర సమాచారాన్ని అందుబాటులో ఉంచుకొని ఓపికగా సమాధానాలు ఇస్తూ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయకులు మోముల రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్య అమ్ముతున్న వ్యక్తి అరెస్టు





రేపల్లె /నవంబర్ 09(జనం రిపోర్టర్): అక్రమంగా మద్యం బాటిల్లు వ్యక్రేస్తే కట్ట పరమైన చర్యలు తప్పు అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ తెలియజేశారు. శనివారం మండలంలోని గంగడ పాలెం శివారులో మద్యం విక్రయిస్తున్న లంకే మోహన్ ను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో గంగడుపాలెంలో తనిఖీలు చేయగా లంకె మోహన్ వద్ద 15 మద్యం బాటిళ్లు ఉన్నట్టు గుర్తించడం జరిగిందని వెంటనే అతని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని ఇతనిని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా సిఐ దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ లైసెన్స్ పొందిన మద్యం దుకాణాలు ఉండగా అక్రమంగా మద్య విక్రయాలు చేసిన నాటు సారా వికలాలు చేసిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## సోదాల పేరుతో మహిళలను ఇబ్బంది పెట్టొద్దు



**న్యూఢిల్లీ,:** కేరళలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో పార్టీ మహిళా నేతలు ఉన్న గదుల్లోకి ప్రవేశించడం తప్పంటూ మండిపడ్డారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. వయనాడ్, పాలక్కాడ్‌లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లోని ఓ హొటల్‌లో ఉన్నారు. ఒక కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో లోపలికి ప్రవేశించారు. ఇదంతా సీసీటీవీలో రికార్డు కావడంతో అనుమానాలకు దారి తీసింది. ఎన్నికల వేళ నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. సోదాలు నిర్వహించేందుకు పోలీసులు హొటల్‌కి వెళ్లారు. దీనిపై తాజాగా స్పందించిన ప్రియాంక గాంధీ.. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. "సోదాల పేరుతో అర్ధరాత్రి వేళ మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం చాలా పెద్ద తప్పు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది" అని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది.

## చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ కోసం పోటీ



ధులె: మహారాష్ట్రలోని విపక్ష కూటమి 'మహా వికాస్ అఘాడి' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఎంపీఏను చక్రాలు, బ్రేకుల్లేని బండిగా పోల్చారు. తప్పుడు పాలన, ప్రజలను దోపిడీ చేయడమే ఆ కూటమి ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా ధులేలో శుక్రవారంనాడిక్కడ ప్రధాని మాట్లాడుతూ, చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ సీటు కోసం పోటీ పడుతున్నారంటూ పరోక్షంగా సీఎం కుర్చీ కోసం విపక్ష కూటమిలో నేతలు మల్లగుల్లాలు పడుతున్నారని విమర్శించారు. "వారి (విపక్షాలు) లక్ష్యం ఒకటే. ప్రజలను లూటీ చేయడం. దేశంలోని గిరిజన తెగల మధ్య చీలికలు తేవడమే కాంగ్రెస్ ఎజెండా. మతపరమైన సంస్థలతో కలిసి కాంగ్రెస్ సాగిస్తున్న కుట్ర దేశ విభజనకు దారితీస్తుంది. ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ కేటరిరిలను ఒకరిపై మరొకరిని కాంగ్రెస్ రెచ్చగొడుతోంది. ఇండియాలో ఇంతకంటే పెద్ద కుట్ర ఉండదు. ప్రజలంతా ఐకమత్యంతో బలంగా ఉండాలి. ఐకమత్యమే మహాబలం. ఇది అందర్నీ ఏకతాటిపై ఉంచుతుంది" అని మోదీ పిలుపునిచ్చారు.

### అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రధాని ప్రశంసించారు. తిరిగి ఇదే ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి పనులు ముందుకు దుసుకువెళ్తాయని చెప్పారు. మహాయుతి కూటమిలోని ప్రతి అభ్యర్థికి ప్రజల ఆశీస్సులు కావాలని, గత 2.5 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు తాను భరోసాగా నిలుస్తానని అన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధిని సరికొత్త పుంతలు తొక్కిస్తామని వాగ్దానం చేశారు.మహిళా సాధికారతతోనే 'వికసిత్ భారత్' సాధ్యమని మరోసారి ప్రధాని స్పష్టం చేశారు. మహిళా ప్రగతితోనే సమాజం పురోగమనిస్తుందని, మహిళా సాధికారతకు ఉన్న అవరోధాలన్నీ తాను తొలగించానని, కేంద్ర విజన్‌ను మహాయుతి ప్రభుత్వం పరిపుష్టం చేస్తుందని చెప్పారు. లడ్కీ బహన్ యోజనను ఆపేందుకు విపక్షాలు కోర్టులు కూడా వెళ్లారని, వాళ్లకు అధికారం ఇస్తే ఆ స్కీమ్‌ను ఆపేస్తారని అన్నారు. ఎంవీఏ పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు సాధికారత ఇవ్వడం వారికి ఇష్టముండదని, మహిళలపై ఆనేతలు ఎలాంటి పరుషపదజాలం వాడుతున్నారో ప్రజలు చూస్తూనే ఉన్నారని పరోక్షంగా ఇటీవల శివసేన యూబీటీ ఎంపీ ఒకరు చేసిన వ్యాఖ్యలపై విమర్శించారు. కాగా, నాసిక్‌లోనూ ప్రధాని శుక్రవారనాడు ప్రసంగించనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

## ప్రభుత్వం మారాక.. ఇలా ఇబ్బందులు పెడుతున్నారు



**అమరావతి,:** ధర్మవరం పట్టణంలోని చిక్కవడియార్ చెరువును ఆక్రమించారని అధికారులు పంపిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నాటి నుంచి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. తన కుటుంబ సభ్యుల భూములకు సంబంధించి అన్ని అంశాల్లోనూ క్లియర్ గా ఉన్నాయని, నీటి పారుదల శాఖ పంపిన నోటీసుల వెనక రాజకీయ కోణం ఉందని ఆరోపించారు. ఈ భూముల అంశంపై హైకోర్టులో కేసు విచారణ జరుగుతోందని, ఓవైపు కోర్టులో విచారణ జరుగుతుంటే అధికారులు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు కేతిరెడ్డి హెచ్చరించారు. చెరువుకు సమీపంలో కొంత భూమి కొని దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారని అధికారులు ఆరోపించారు. ఈ భూములు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడి భార్య గాలి వసుమతి పేరుతో ఉన్నాయని, ఆక్రమించిన భూమిని ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

## బిడ్డా.. కేటీఆర్ నీ పొగరు దించుతా..
## మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి..



**హైదరాబాద్, :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తొడుదొంగలని అన్నారు. అంతే కాకుండా.. పగలు కొట్టుకుంటూ రాత్రిపూట ఇద్దరి మధ్య దోస్తానా నడుస్తోందన్నారు. అంతే కాకుండా.. ఈ ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్, కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వంటి కేసుల్లో కేటీఆర్ ఉన్న కూడా.. అరెస్ట్ లు చేయడంలేదని మండి పడ్డారు. ఒకప్పుడు.. జన్వాడ ఫామ్ హౌస్ నుంచి.. డ్రోన్ ఎగిరేశారని.. రేవంత్ కూతురి పెళ్లి ఉండగ కూడా.. అరెస్ట్ చేశారని .. అట్లాంటిది ఇయ్యాళ కేటీఆర్ ఇన్నికేసుల్లో అడ్డంగా బుక్కైన కూడా అరెస్ట్ చేయడంలేదంటూ అర్థం ఏంటని మండిపడ్డారు.కేటీఆర్.. సీఎం రేవంత్ తో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాడని, పగలు ఇద్దరూ ఫైట్ చేసుకుంటున్నట్లు నటిస్తరు.. రాత్రి ఒక్కటైపోతున్నరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సీఎం అయితే .. కేటీఆర్ యాక్టింగ్ సీఎం అంటూ సెటైర్లు వేశారు. అందుకే జన్వాఢ బామ్మర్థి ఫాంహౌజ్ కేసులో అడ్డంగా దొరికిన విజయ్ మద్దూరిని, రాజ్ పాకాలపై నామ్ కే వాస్తే కేసులు పెట్టి వదిలేశారన్నారు. ఈ రేవ్ పార్టీలో కేసీఆర్ కొడుకు ఉన్నడని సోషల్ మీడియా అంతా కోడై కూసినా పట్టించుకోలేదంటూ బండి సంజయ్ ఫైర్ అవుతున్నారు. అంతే కాకుండా.. కేసీఆర్ ..తన కొడుకు బామ్మర్దికేసులో ఏకంగా డీజీపీకి ఫోన్ చేశాడంటే.. దీన్ని బట్టి వారి మధ్య ఉన్న దోస్తానా అర్థం చేసుకొవచ్చని బండిసంజయ్ సెటైర్ లు వేశారు.కేటీఆర్ కు దమ్మంటే మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్ర చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేటీఆర్, రేవంత్ తోడుదొంగలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.

# ట్రంప్‌కే అమెరికా పట్టం




అంచనాలను మించిన విజయం ఇది. హొరాహొరీ పోరన్న సర్వేల జోస్యాన్ని తలకిందులు చేసిన ఫలితం ఇది. నవంబర్ 5 జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇటు పాపులర్ ఓటులోనూ, అటు ఎలక్టోరల్ ఓటులోనూ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ తిరుగులేని ఆధిక్యం సంపాదించారు. ప్రత్యర్థి, డెమోక్రాటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందనంత దూరంలో నిలిచి, అమెరికా 47వ అధ్యక్షుడిగా పీఠం ఖరారు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి కావడానికి మరింత సమయం పట్టనున్నప్పటికీ, ఇప్పటికే ఎలక్టోరల్ కాలేజ్‌లో కావాల్సిన 270 సీట్ల మెజారిటీని ఆయన దాటేశారు. పన్ను తగ్గింపు సహా ప్రజాకర్షక వాగ్దానాలు, కట్టుదిట్టమైన వాణిజ్య షరతుల విధానం, వలసదారులకు అడ్డుకట్ట లాంటి వాటితో అమెరికాను మళ్ళీ అగ్రస్థానానికి తీసుకువెళతానన్న ట్రంప్ మాటలను అమెరికన్లు విశ్వసించారు. అందుకే, గడచిన రెండు అధ్యక్ష ఎన్నికల్లోనూ ఫలితాన్ని హైజాక్ చేశారంటూ గెలిచిన పార్టీపై ఓడిన పార్టీ చేస్తూ వచ్చిన ఆరోపణలకు ఈసారి తావివ్వకుండా అఖండ విజయం అందించారు. ఇక, తమిళనాడుతో బంధమున్న కమల గెలవకున్నా, తెలుగు మూలాలున్న మనమ్మాయి ఉష భర్త జె.డి. వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవడం భారతీయులకు ఊరట నిచ్చింది. రెండుసార్లు అభిశంసనకు గురై, అనేక క్రిమినల్ కేసులను ఎదుర్కొంటూ, ఒక దశలో అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి అనర్హులవుతారనే ప్రచారం నుంచి పైకి లేచి, 900 పైగా ర్యాలీలతో తమ పార్టీకి తిరుగులేని విజయం కట్టబెట్టడం ట్రంప్ సృష్టించిన చరిత్ర. అలాగే, ఎప్పుడూ డెమోక్రాటిక్ పార్టీకే మద్దతుగా నిలిచే మైనారిటీ ఓటర్లను పెద్ద సంఖ్యలో ఆకర్షించి, అమెరికా దేశీయ రాజకీయాల్లో కొత్త రాజకీయ పునరేకీకరణకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ డెమోక్రాట్లకు మద్దతుగా నిలుస్తూ వచ్చిన భారతీయ అమెరికన్లు సైతం ఈసారి ఎక్కువగా రిపబ్లికన్ల వైపే మొగ్గడం విశేషం. పీడిస్తున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిరుద్యోగం నుంచి ట్రంప్ బయట పడేస్తారనే ప్రజా భావన కలిసొచ్చింది. ఎన్నికల ప్రచారంలో జరిగిన హత్యాయత్నాల సానుభూతి సరే సరి. ఇలాంటివన్నీ ట్రంప్‌కు అనుకూలించి, కమల అధ్యక్ష పదవి ఆశలను తలకిందులు చేశాయి. ఉదారవాదులు ఎంత వ్యతిరేకించినా విజయం ట్రంప్‌నే వరించింది. మహిళల అబార్షన్ హక్కుకు అనుకూలంగా కమల నిలబడడంతో స్త్రీలు ఆమెకు బ్రహ్మరథం పడతారని భావించారు. అది కొంతమేర జరిగింది కానీ, అధ్యక్ష పదవి అందుకోవడానికి అదొక్కటే సరిపోలేదు. శ్వేత మహిళల్లో గతంతో పోలిస్తే కమలకు కొంత మద్దతు పెరిగింది. అయితే, ఆఖరికి ఆ వర్గంలోనూ ట్రంప్‌కే అధికశాతం ఓట్లు పడ్డాయి. మొత్తం మీద పురుషుల్లో అధికంగా ట్రంప్‌కూ, మహిళల్లో ఎక్కువగా కమలకూ ఓటు చేశారని తొలి లెక్క. మహిళా నేత ఏలుబడికి అమెరికా సమాజం ఇప్పటికీ సిద్ధంగా లేదనీ, గతంలో హిల్లరీ క్లింటన్‌కైనా, ఇప్పుడు కమలకైనా ఎన్నికల ఫలితాల్లో ఈ లింగ దుర్విచక్షణ తప్పలేదనీ వినిపిస్తున్నది అందుకే. ఇక, గతంలో పెద్దగా ఓటింగ్‌లో పాల్గొనరని పేరున్న యువ, పురుష ఓటర్ల వర్గం ఈసారి పెద్దయెత్తున వచ్చి ఓటేయడం,ముఖ్యంగా శ్వేత జాతీయుల్లో అత్యధికులు ట్రంప్‌కే పట్టం కట్టడం గమనార్హం. ఒక్క నల్ల జాతీ యుల్లో మాత్రమే 78 శాతం మంది పురుషులు, 92 శాతం మంది స్త్రీలు కమలకు ఓటేశారు. అమె రికన్ సమాజంలోని కనిపించని నిట్టనిలువు చీలిక, వర్ణవిచక్షణకు ఇది ప్రతిబింబమని ఓ వాదన. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం, సెనేట్‌లో రిపబ్లికన్ పార్టీ పూర్తి నియంత్రణ సాధించడం అమెరికా రాజకీయాల్లో అతి పెద్ద మలుపు. 2016లో తెలియకున్నా ఇప్పుడు మళ్ళీ పట్టం కడుతున్నప్పుడు ఆయన వ్యవహారశైలి సహా అన్నీ తెలిసే అమెరికన్లు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడిక సెనేట్‌పై పట్టుతో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజాస్వామ్యయుతంగా ప్రపంచానికి కట్టుబడిన అగ్రరాజ్య విధానం నుంచి పూర్తి భిన్నంగా అమెరికాను ట్రంప్ కొత్త మార్గం పట్టిస్తారని ఒక విశ్లేషణ. అమెరికా జాతీయ ప్రయోజనాల దృక్కోణం నుంచే ప్రపంచాన్ని చూడడం ట్రంప్ పద్ధతి. వాణిజ్య ప్రయోజనాలే గీటురాయిగా ఆయన ముందుకు సాగవచ్చు. అలాగే, ఉక్రెయిన్‌కు సైనిక సాయం ఆపి, ఆక్రమణ జరిపిన రష్యాతో శాంతి చర్చలు జరపాలన్న ట్రంప్ వైఖరి పర్యవసానం యూరప్ అంతటా ఉంటుందని అక్కడి దేశాలు బెంగపడుతున్నాయి. భారత్‌కు సంబంధించినంత వరకు ట్రంప్ ఎన్నిక శుభవార్తే. నిజానికి, ప్రస్తుత డెమోక్రాట్ల హయాంలోనూ అమెరికా – భారత సంబంధాలు బాగున్నాయి. అయితే, భారత ప్రధాని మోదీతో ట్రంప్ చిరకాల మైత్రి వల్ల రానున్న రిపబ్లికన్ ప్రభుత్వ ఏలుబడి మనకు మరింత సానుకూలంగా ఉంటుందని ఆశ, అంచనా. ఇతర దేశాల సంగతికొస్తే… ట్రంప్ ఎన్నిక ఇరాన్, బంగ్లాదేశ్ లాంటి వాటికి కష్టాలు తెస్తే, ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ లాంటి వారికి ఆనందదాయకం. కమల గద్దెనెక్కితే బాగుండనుకున్న చైనా, ఉక్రెయిన్‌ల ఆశ నెరవేర లేదు. అమెరికాలోని దాదాపు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపుతానంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ట్రంప్ రానున్న జనవరిలో అధికారం చేపడుతూనే ఆ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్టు ఆయన అధికార ప్రతినిధులు బుధవారమే తేల్చేశారు. అంటే, ఆది నుంచి ట్రంప్ దూకుడు చూపనున్నారన్న మాట. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ అధికార క్రమాన్నే మార్చేయాలని చూస్తున్న ఆయన ధోరణి అమెరికానూ, మిగతా ప్రపంచాన్నీ ఎటు తీసుకువెళుతుందో వేచి చూడాలి. సమస్యల్ని పరిష్కరి స్తానంటూ ఎన్నికల నినాదం చేసిన ట్రంప్ కొత్తవి సృష్టిస్తే మాత్రం కష్టమే!

# అది వారి హక్కే...



ఉత్తరప్రదేశ్లోని మదర్సాలలో చదువుకునే 17లక్షలమంది విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఆ రాష్ట్రంలో ఏర్పాటైన 16 వేలకుపైగా మదర్సాలు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు మంగళవారం తేల్చిచెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. చట్టం రూప కల్పనలో లోపాలున్నాయని నిరూపించినప్పుడు, ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ నిబంధనలకు భంగం కలిగినట్టు నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ చట్టాన్ని రద్దు చేయగలరని తెలిపింది. యూపీ ప్రభుత్వం 2004లో ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలను నియంత్రిస్తూ మదర్సా విద్యామండలి చట్టాన్ని తీసుకొచ్చింది. రాజ్యాంగంలోని 25వ ప్రవేశికకు అనుగుణంగానే ఈచట్టం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భాష, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందన్న విషయాన్ని సైతం న్యాయస్థానం గుర్తుచేసింది. అయితే, మదర్సా విద్యాసంస్థలు జారీచేసే 'ఫాజిల్ (డిగ్రీతో సమానం)', 'కామిల్ (పీజీతో సమానం)' స్థాయి పట్టాలపై ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. యూజీసీ నిబంధనలకు ఇది విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ 'మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజికశాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టం' అని లాజిక్కు తీసుకువచ్చారు. ఆ లాజిక్కు తిప్పికొడుతూ సర్వోన్నత న్యాయస్థానం 'మదర్సాలా బోర్డు చట్టాన్ని కొట్టివేయడంలో పరిష్కారం లేదు. మదర్సాల్లో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర విద్యాసంస్థల్లో అందచేసే నాణ్యత కలిగిన విద్యను పొందేలా చూసేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలి' అని వ్యాఖ్యానించింది. మదర్సాల్లో చదివే వారితో సహా మొత్తంగా విద్యార్థులందరి పట్ల 'చట్టబద్ధమైన ప్రభుత్వ ప్రయోజనం' రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లయితే, జీవితంలో వారు మంచి స్థానాల్లో నెలకొనేలా నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కూడా స్పష్టం చేసింది సర్వోన్నత న్యాయస్థానం. ముస్లింలు విద్యాసంస్థలు నిర్వహిస్తే దాన్ని అనుమాన దృష్టితో చూడటం అలవాటైన రోజుల్లో సుప్రీంకోర్టు తాజా తీర్పు మతోన్మాదులకు ఒక చెంపపెట్టు. మదర్సాలలో విద్యాభ్యాసం చేసే వారు ఒక ఉత్తరప్రదేశ్లోనే కాదు దేశమంతటా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మదర్సాలు ప్రముఖమైన పాత్ర పోషించిన వాస్తవాన్ని విస్మరించకూడదు. వీటిలో చదువుకున్న అనేక మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మదర్సాలు చట్టబద్ధంగానే ఏర్పాటయ్యాయి. వీటి నిర్వహణ రహస్య వ్యవహారం ఏమీకాదు. తొలినుంచి వీటిని వ్యతిరేకించే బీజేపీ తాను అధికారంలోకి వచ్చింది మొదలు తమ విద్వేష రాజకీయాల్లో వీటిని భాగం చేశాయి. మదర్సాలలో కేవలం ఇస్లాం మత బోధనలే కొనసాగడం లేదు. దానితో పాటు హిందీ, ఇంగ్లీషు లాంటి భాషలు, కంప్యూటర్ విద్య లాంటివీ ఉంటాయి. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత ఈ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులను, విద్యార్థులను మామూలు విద్యాలయాల్లో చేర్పించాలను కున్నారు. దానికి అనేక శక్తులు ఎన్నో అవాంతరాలు కలిగించాయి. ఆ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకం చేశాయి. ఒక మతంవారు ప్రత్యేకంగా విద్యాలయాలు నడపకూడదని వాదించడం ప్రారంభిస్తే అది క్రమంగా ఇతర మతాలు నడిపే విద్యాలయాలకు కూడా వర్తింపచేసే ప్రమాదముంది. హిందూ సంస్థలు కూడా పాఠశాలలను నడుపుతున్నాయి. ఆరెస్సెస్ సరస్వతీ శిశు విద్యామందిరాల లాంటివి నడుపుతూనే ఉన్నాయి. అందులో చేయించే ప్రార్థనలూ సైతం భిన్నంగానే ఉంటాయి. కాని దీన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అదే మదర్సాల దగ్గర కొచ్చేసరికి బోలెడు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంటారు. మదర్సా విద్యను మరింత మెరుగు పరచవలసిన అవసరం ఉండొచ్చు. ఆపని చేయడానికి రాష్ట్రాల ప్రభుత్వాలు ఆ మతానికి చెందిన ప్రతినిధులతో చర్చించి సముచిత నిర్ణయం తీసుకోవచ్చు. ఒక మతంవారు, ముఖ్యంగా విద్యాలయాలను నెలకొల్పితే వక్ర దృష్టితో చూడవలసిన అగత్యమేమి లేదు. ఎవరికి నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను జాతి, మతాలతో నిమిత్తం లేకుండా రాజ్యాంగం అందరికీ కల్పించింది. అదే సమయంలో మతం మారే హక్కునే కాదు ఏమతాన్ని అనుసరించకుండా ఉండే హక్కును సైతం ఇచ్చింది. అలాంటప్పుడు ఒక మతాన్నే వెలేసినట్టు చూడటమే నిజానికి రాజ్యాంగ విరుద్ధం.

# ప్రభుత్వ బడులకు 'సమీకృత' గ్రహణం!




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకాన్ని ప్రభుత్వం అందరికీ సమాన విద్య బాధ్యతల నుంచి వైదొలగడం గానే చూడాలి. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు ఈ పథకం ఇంచుమించు నకలు మాత్రమే. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యా రంగ విధ్వంసానికి ఇది కొనసాగింపు మాత్రమే! కేసీఆర్ కేజీ టూ పీజీ విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వందలమందితో కళకళలాడిన ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోయాయి. ఒకపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కాగా, మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కలిగింది. అప్పుడు ఈ పరిస్థితిని విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక పేదల బడులలో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడంలో అంతర్యం ఏమిటో మరి! స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో, 'గుర్రం మూతి ముందు గడ్డి కట్టి అది గుర్రానికి అందకుండా దాని చేత దౌడు చేయించి రౌతు గమ్యం చేరిన విధంగా' ఆధునిక ప్రభుత్వాలు ప్రజలతో ఆటాడుకుంటున్నాయి. రాశి రీత్యా పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల దివాలాకే ఇలాంటి ప్రయత్నాలు తోడ్పడతాయి తప్ప మరెలాంటి కొత్త ఫలితాలూ ఇవ్వవని గత పదేళ్ళ గురుకులాల అనుభవం తేల్చి చెప్పింది. ఎన్నో ఏళ్ళుగా ప్రజలు, విద్యాభిమానులు పోరాడితే అప్పటి యూపీఏ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'విద్యా హక్కు చట్టం2009' తెచ్చింది. దానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటివి చేస్తున్నాయి. స్వల్ప సంఖ్యలో ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే చివరకు జరుగుతుంది. ఇదే పాలక వర్గాల విద్యా వ్యూహం. ఏవో కొన్ని సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తే- మరి రాష్ట్రంలో ఉన్న 41,337 పాఠశాలలు, 2900 జూనియర్ కళాశాలలు, 1000 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పరిస్థితి ఏమిటి? లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్నదేనా మీ ఆలోచన? రాశి రీత్యా పెద్దసంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్య పెంచకుండా చేసే నూతన గురుకులాల ప్రతిపాదన ప్రచారం కోసం చేసే ఆర్భాటం తప్ప దానివల్ల సమాజానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు గాక ఉండదు! ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచకుండా వాటికవే అంతరించిపోయే పరిస్థితిని పాలకులు ఎందుకు తెస్తున్నారు? ఇప్పటికే మనం విద్యా ప్రమాణాలలో 21 రాష్ట్రాల తర్వాత స్థానంలో ఉన్నాం! ఈ పరిస్థితిలో మనం ఇస్తున్న భవిష్యత్తు విద్యా సంకేతాలు ఏమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా ఫక్తు కేసీఆర్ మోడల్‌నే మరలా అనుసరిస్తూ సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నారు? ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడానికి టీచర్ పోస్టులను భర్తీ చేశామని చెబుతున్న ప్రభుత్వం మరి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగుతుంది? ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఏ గ్రామంలో చూసినా ఎకరం నుండి పది ఎకరాల వరకు భూమి ఉంది. వసతులున్న ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మినీ గురుకులాలుగా మార్చగలిగితే ఎంతో బాగుంటుంది. ఎలాగూ మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం ఇస్తున్నారు. అలాగే సాయంత్రం పూట భోజనం అదనంగా ప్రకటించి వార్డెన్ కమ్ ట్యూటర్‌ను నియమిస్తే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బాగుపడుతుంది. పైగా పిల్లలు తల్లిదండ్రులుకు అందుబాటులో ఉంటారు. అంతేగాక ఇప్పటివరకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గురుకులాలను ఒకే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ గొడుగు క్రిందకు తేగలిగితే ఇంకా బాగుంటుంది. ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టడం సాధ్యమే! ప్రజలందరికీ నాణ్యమైన ప్రభుత్వ ఉచిత విద్య అందని కల కానే కాదు! ఆ దిశగా పాలకులు ఆలోచిస్తారా అన్నదే అసలైన ప్రశ్న.

# చీరలో మెరిసిపోతున్న జాన్వీ.. వ్వాటే లుక్!



బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ తన తాజా ఫోటోషూట్ లో మరోసారి ఫాలోవర్స్ మనసు దోచేసింది. కాస్తా కాంతితో కూడిన మిళితమైన చీరలో కనువిందు చేస్తోంది. "కెసాటా తినాలని అనిపించింది, కానీ దాన్ని ధరించాను" అంటూ చమత్కారమైన క్యాప్షన్ తో ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, నెటిజన్లు ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. చీరలో ఆమె అందం, ఆకర్షణ, అలాంటి చక్కటి ఫోటోలకు అదనపు మెరుగులు అంటిస్తోంది. జాన్వీ కపూర్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రముఖ బాలీవుడ్ నటి శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమా "ధడక్" ద్వారా ప్రేక్షకులకు ముందుకు వచ్చిన జాన్వీ, తన ఫస్ట్ మూవీలోనే నటిగా తన సత్తాను నిరూపించుకుంది. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె తన సహజమైన అభినయం, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంతో మంచి మార్కులు సాధించిన జాన్వీ, కమర్షియల్ గా బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా సక్సెస్ అయితే చూడలేదు. ఇక తదుపరి ప్రాజెక్టుల్లో కూడా తన ప్రతిభను ప్రదర్శించేందుకు ముందుకు వచ్చింది. జాన్వీ "గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గర్ల్" చిత్రంలో చేసిన పాత్ర ఆమెకు మంచి పేరు తెచ్చింది. భారత వైమానిక దళంలో పనిచేసిన తొలి మహిళా పైలెట్ గుంజన్ సక్సేనా జీవితకథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీ తన భిన్నమైన నటనతో ఆకట్టుకుంది. ఈ పాత్ర ఆమె కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గా నిలిచింది. తదుపరి చిత్రాలు "రూహి," "గుడ్ లక్ జెర్రీ" వంటి చిత్రాల్లో నటిస్తూ విభిన్న పాత్రలు చేపడుతోంది. రీసెంట్ గా వచ్చిన దేవర సినిమాతో అమ్మడు ఫైనల్ గా పాన్ ఇండియా సక్సెస్ చూసింది. ప్రస్తుతం రామ్ చరణ్ 16వ సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. జాన్వీ కేవలం సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉండి తన ప్రత్యేకతను చాటుతోంది. ఇన్‌స్టాగ్రామ్ లో తన స్టైలిష్ ఫోటోషూట్‌లు, ట్రెండీ అవుట్‌ఫిట్‌లు, గ్లామరస్ లుక్స్ తో ఎల్లప్పుడూ ఫ్యాషన్ అభిమానులను ఆకర్షిస్తూ ఉంటోంది. ప్రతీ ఫోటోషూట్ లో ఆమె కొత్తగా కనిపిస్తూ అభిమానులను అలరిస్తోంది.





# రకుల్ దీపావళి స్పెషల్ ట్రీట్

టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోల్లో దాదాపు అందరితో నటించిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తక్కువ సమయంలో ఎక్కువ మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఘనత కచ్చితంగా రకుల్ ప్రీత్ సింగ్ కి దక్కుతుంది అనడంలో సందేహం లేదు. కెరీర్ ఆరంభంలో ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత సూపర్ స్టార్ సినిమాలోనూ నటించేనంత బిజీగా సినిమాల్లో నటించింది. రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్‌లో చాలా తక్కువ సమయంలోనే ఫేడ్ ఔట్ అయింది. రకుల్ అందం విషయంలో ఏమాత్రం తగ్గలేదు కానీ టాలీవుడ్‌లో ఆమెకు ఆఫర్లు పూర్తిగా డ్రాప్ అవ్వడం విచారకరం. తెలుగు సినిమాల్లో ఆఫర్లు తగ్గుతున్న సమయంలోనూ కోలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో ప్రయత్నాలు చేసింది. కోలీవుడ్ ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ ఈమెను పట్టించుకోలేదు. కానీ హిందీ ఫిల్మ్ మేకర్స్ మాత్రం ఈమెకు వరుసగా ఆఫర్లు వచ్చారు. ఆశ్చర్యకరంగా రెండేళ్లలో దాదాపు డజను సినిమాల్లో రకుల్ ప్రీత్ సింగ్ నటించింది. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ ఆఫర్లు ఇచ్చారు కానీ ప్రేక్షకులు మాత్రం ఈమెను పట్టించుకోలేదు. దాంతో తక్కువ సమయంలోనే హీరోయిన్‌గా అక్కడ కూడా ఆఫర్లు తగ్గి పోయాయి. రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల్లో నటించడమే చాలా అరుదైన విషయంగా ప్రస్తుతం పరిస్థితులు ఉన్నాయి. సినిమాల్లో కనిపించినా కనిపించకున్నా సోషల్ మీడియాలో మాత్రం రకుల్ ప్రీత్ సింగ్ కి మంచి ఆధరణ ఉంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసే ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. బాలీవుడ్ హీరోయిన్స్ ఫోటోలు సైతం రకుల్ అందమైన ఫోటోల ముందు దిగదుడుపు అన్నంత అందంగా రకుల్ ప్రీత్ సింగ్ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 24 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా దీపావళి స్పెషల్ అన్నట్లుగా షేర్ చేసిన ఈ ఫోటోలకు మంచి స్పందన దక్కింది. దీపావళి దీపం వెలిగినట్లుగా చాలా అందంగా ఉన్నారు అంటూ రకుల్ కి ప్రశంసలు దక్కుతున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఫోటోల్లో కలర్ ఫుల్‌గా కనిపించడంతో పాటు, నెటిజన్స్ కళ్లు పెద్దవి చేసుకుని చూసే విధంగా క్లీ వేజ్ షో చేసింది. ఈ స్థాయిలో అందంగా కనిపించడం రకుల్ కి కొత్తేం కాదు. అయినా ఈ ఫోటోలు సోషల్ మీడియాలో సమ్‌థింగ్ స్పెషల్ అన్నట్లుగా నిలిచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ ఫోటోలు చూసి అయినా ఫిల్మ్ మేకర్స్ రకుల్ కి సినిమాల్లో ఆఫర్లు ఇవ్వాలంటూ అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సినిమాల్లో తిరిగి బిజీ అయ్యే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ముందు ముందు అయినా రకుల్ మళ్లీ సినిమాలు, సిరీస్లు అంటూ నటనతో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.


# 'సిటడెల్' సామ్.. బ్యూటీ ఇన్ బ్లాక్!!



స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గా సిటడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఆ సిరీస్.. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ కూడా నటించిన ఆ సిరీస్.. హాలీవుడ్ సిటడెల్ స్పై యూనివర్స్ కు ఇండియన్ వెర్షన్ గా రూపొందింది. ఇప్పుడు మంచి వ్యూస్ అందుకుని దూసుకుపోతోంది! / అయితే సమంత సిరీస్ లో ఓ రేంజ్ లో ఆకట్టుకున్నారు. నార్మల్ సీన్స్ తో పాటు యాక్షన్ సీక్వెన్సుల్లో అదరగొట్టారు. తన టాలెంట్ ఏంటో మరోసారి చూపించారు. ప్రతీ సీన్ లో కూడా అద్భుతంగా నటించారు. ముఖ్యంగా తన పాత్ర హనీతో వెబ్ సిరీస్ కు ప్రాణం పోశారు. మయోసైటిస్ తో బాధపడుతున్న సమయంలో వచ్చిన ఈ ఆఫర్ ను వద్దని చెప్పినా సమంతపై మేకర్స్ పెట్టుకున్న హోప్స్ ను ఆమె వమ్ము చేయలేదు. అంతలా మెప్పించారు. ఇక సిటడెల్ ప్రమోషన్స్ లో సమంత వేరే లెవెల్ లో పాల్గొన్నారు. కొద్ది రోజుల పాటు ముంబైలోనే ఉండి అనేక ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఇన్ స్టాగ్రామ్ లో తన ఫ్యాన్స్ తో చిట్ చాట్స్ లో పాల్గొన్నారు. సిరీస్ కోసం ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. మేకర్స్ నిర్వహించిన ఫోటో షూట్స్ లో పాల్గొని.. పిక్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో భాగంగా నిన్న బ్లాక్ డ్రెస్ లో మ్యాజిక్ చేసిన సామ్.. మరోసారి సందడి చేశారు. తాజాగా సమంత మరిన్ని పిక్స్ షేర్ చేశారు. అందులో సామ్ అదిరిపోయే పోజులతో మైమరపించారు. తన చూపులతోనే మైండ్ బ్లాక్ చేశారు. తన అందచందాలతో ఆకట్టుకున్నారు. వయ్యారాలు ఒలకబోస్తూ కేక పుట్టించారు. క్రేజీ హెయిర్ స్టైల్ తో మెప్పించారు. థైస్ షోతో నెట్టింటి హీట్ పుట్టించారు. తన గ్లామర్ పిక్చర్స్ తో అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నారు. ప్రస్తుతం సామ్ కొత్త ఫోటోస్ తెగ చక్కర్లు కొడుతున్నాయి.దీంతో నెటిజన్లతో పాటు సమంత అభిమానులు రెస్పాండ్ అవుతున్నారు. పిక్స్ ను షేర్ చేస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. బ్యూటీ ఇన్ బ్లాక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అందమే అసూయ పడేలా సామ్ ఉన్నారని అంటున్నారు. తన గ్లామర్ కు క్లీన్ బౌల్డ్ అయ్యామని చెబుతున్నారు. సిటడెల్ ను ఇప్పుడే చూశామని, సామ్ అదరగొట్టేశారని కొనియాడుతున్నారు. మరి అటు సిటడెల్.. ఇటు సామ్ కొత్త పిక్స్ ను మీరు చూశారా?

# బజార్ ఇండియాపై చురకత్తిలా పటౌడీ బ్యూటీ!

చ ం ర క త్తి తో గుచ్చితో గుండెలోతుల్లోకి దిగాల్సిందే. చురకత్తి పదును అలాంటిది. మరి అందం అనే చురకత్తితో గుచ్చితే! ఆ గాయం పోటు ఇంకెంత లోతుగా వెళు_ందో చెప్పాల్సిన పనిలేదు. తాజాగా పటౌడీ వారసురాలు సారా అలీఖాన్ అలాంటి పోటుకే కుర్రాకారుని గురి చేస్తుంది. ఇదిగో అమ్మడిలా బజార్ ఇండియా కవర్ పేజీపై చెల రేగింది. పాల నురుగుల సౌందర్యం పై బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. నలుపు రంగు ప్యాంట్ పై టాప్ లో మ్యాచింగ్ పీస్ దరించి క్లీవేజ్ బ్యూటీని హైలైట్ చేసింది. బ్యాక్ ను డిజైనర్ కోట్ తో కవర్ చేసింది. చేతిలో హ్యాండ్ బ్యాగ్ చైర్ పై కాలు చాపి స్టైలిష్ గా కెమెరాకి ఫోజులిచ్చింది. మరో పిక్ లో మోడ్రన్ బ్యూటీలో ఫోజులిచ్చింది. సారా హెయిర్ స్టైల్..మ్యాకప్ ఇతర అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. సారా స్ట్రెయిట్ ఎటాకింగ్ కుర్ర కారు హృదయాలు ఛిద్రమవ్వడం ఖాయం. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక సారా అభిమానులు అమ్మడి అందాన్ని ఆకాశానికి ఎత్తకుండా ఉండలేకపోతున్నారు. లుక్స్ గార్జియస్...బ్యూటీఫుల్ లేడీ అంటూ తమదైన శైలిలో కామెంట్ల వర్షం గుప్పిస్తున్నారు. ఇక సారా కెరీర్ సంగతి చూస్తే బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్నసంగతి తెలిసిందే. %-%గ్యాస్ లైట్%-..-%జర్ హట్ కే జర బచ్ కే%-..-%యే వతన్ మేరా వతన్%-% లాంటి విజయాలతో రెట్టింపు ఉత్సాహంలో ఉంది.ప్రస్తుతం అమ్మడి ఖాతాలో హిందీలోనే ఐదారు సినిమాలు రెడీగా ఉన్నాయి. అవన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి. అవి గాక కొత్త ఛాన్సులు క్యూలో ఉన్నాయి. నటిగా డే బైడే షైన్ అవుతుంది. టాలీవుడ్ లో నూ లాంచ్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తోంది. సరైన ఛాన్స్ వస్తే దూకడానికి సిద్దంగానే ఉంది. ఇప్పటికే డాడ్ సైఫ్ అలీఖాన్ %-%దేవర%-%తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com